## బాలింతలకు పౌష్టికాహార పంపిణీ



**వుదయం టేకుమట్ల, ఏప్రిల్ 01(వుదయం జిల్లా ప్రతినిధి):**

మండలంలోని ఎంపేడు గ్రామంలో బాలింతలకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

సర్పంచ్ ఇసంపల్లి హారిక హాజరై గ్రామంలోని బాలింతలకు కోడిగుడ్లను పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ.. ప్రసవానంతరం బాలింతలు ఎదుర్కొనే శారీరక బలహీనత,

రక్తహీనత వంటి సమస్యలను అధిగమించేందుకు ప్రోటీన్‌లు అధికంగా ఉండే కోడిగుడ్లు, పౌష్టికాహారం అందించాలని ఆరోగ్యంతో పాటు శిశువు ఎదుగుదలపై శ్రద్ధ వహించాలని సూచించారు.

### అజహర్ షరీఫ్‌కు ట్రెజరీ సహాయ కోశాధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు



**జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 01(వుదయం జిల్లా ప్రతినిధి):**

భూపాలపల్లి ట్రెజరీ కార్యాలయంలో ఉపకోషాధికారిగా విధులు నిర్వహిస్తున్న అజహర్ షరీఫ్‌కు సహాయ కోశాధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ తెలంగాణ రాష్ట్ర ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ డైరెక్టర్, హైదరాబాద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మేరకు జారీ చేసిన ఆదేశాల ప్రకారం, అజహర్ షరీఫ్ తన ప్రస్తుత విధులతో పాటు సహాయ కోశాధికారిగా అదనపు బాధ్యతలను కూడా నిర్వర్తించనున్నారు.

శాఖ కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా కొనసాగేందుకు ఈ నియామకం దోహదపడుతుందని డిటిఓ జ్యోతిరావు తెలిపారు. అజహర్ షరీఫ్ గతంలో కూడా తన విధులను సమర్థంగా నిర్వహించిన అనుభవం ఉండటంతో, కొత్త బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

సహాయ కోశాధికారి పదవీ బాధ్యతలు చేపట్టిన అజహర్ షరీఫ్ ను సిబ్బంది అభినందించారు.

## 5గురు గంజాయి స్మగ్లర్లకు 20 ఏళ్ల జైలు శిక్ష



**ఆత్మకూర్, ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి) :**

ఆత్మకూర్ గంజాయి స్మగ్లింగ్ కు పాల్పడిన ఐదుగురు నిందితులకు 20 ఏళ్ల జైలు శిక్షతోపాటు, లక్ష రూపాయల జరిమానా విధిస్తూ హనుమకొండ మొదటి అదనపు జిల్లా కోర్ట్ న్యాయమూర్తి బి. అపర్ణాదేవి బుధవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు శాయంపేట, ఆత్మకూర్ మండలాలకు చెందిన పావురాల వెంకటేష్, అబ్బోజు వెంకటేష్,పరుపల్లి కార్తీక్, అనంతుల సాంబయ్య కొక్కరకొండ చంద్రయ్యలు సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచన నిందితులందరు, ఓ ముఠాగా ఏర్పడి, ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నం ప్రాంతంలో పెద్ద మొత్తంలో తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి, ఎక్కువ మొత్తంలో మహారాష్ట్రలో విక్రయించేందుకు, రహస్యంగా కార్లో స్మగ్లింగ్ పాల్పడుతున్న ఐదు నిందితులను ఆత్మకూరు పోలీసులు చౌలపల్లి గ్రామ శివారు ప్రాంతంలో అరెస్ట్ చేసి వీరి నుండి 100 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అప్పటి ఆత్మకూరు ఇన్స్పెక్టర్ రాజలక్ష్మి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.నేరం రుజువు కావడంతో న్యాయస్థానం శిక్ష ఖరారు చేసింది. ప్రాసిక్యూషన్ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. రాజమల్లారెడ్డి వాదించగా, ప్రస్తుతం ఇన్స్ స్పెక్టర్ ఆర్.సంతోష్,కోర్టు లైజన్ మహిళా ఆఫీసర్ కె. పరమేశ్వరి, కానిస్టేబుల్ ఆర్. ఉమేష్ పలువురు సాక్షులను కోర్టులో హాజరుపర్చారు.

## మాజీ జడ్పిటిసి భౌతిక కాయానికి పూలమాల వేసిన ఎర్రబెల్లి




**రాయపర్తి ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి) :**

మండలం కొలన్ పల్లి గ్రామంలో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ వంగళ యాకమ్మా ఉదయం గుండె పోటుతో మరణించగా వారి భౌతిక కాయానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పూలమాల వేసి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు .ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహ నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి పూసమధు నాయకులు లేతకుల రంగారెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గుగులోత్ జాజు నాయక్,

తోట నర్సింగం,గారే నర్సయ్య , కర్రె రవీందర్ రెడ్డి, సంకినేని ఎల్ల స్వామి,పల్లె ఎల్ల గౌడ్, చందు రాము, గజ్జవెల్లి ప్రసాద్,స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన సదానందం



**పరకాల, ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి) :**

కౌకొండ గ్రామంలో మూర్తాల శ్రీనివాస్ కుమార్తె వివాహ వేడుక బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ శుభ కార్యానికి పలువురు రాజకీయ ప్రముఖులు మరియు గ్రామ పెద్దలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ముఖ్య అతిథులుగా మాజీ జిల్లా ఓడిసిఎంఎస్ వైస్ చైర్మన్ గోల్కొండ సదానందం, ప్రముఖ నాయకులు ముక్కెర సురేష్ గౌడ్, రామారావు హాజరయ్యారు. కళ్యాణ వేదిక వద్ద వారు వధూవరులకు పూలమాలలు వేసి, అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతన జంట నిండు నూరేళ్లూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించండి - సురక్షితంగా ఇంటికి చేరండి



**ప్రమాదాల నివారణకే హెల్మెట్ ధారణ**
**గూడూరు సీఐ. వినయ్**

**కొత్తగూడ, ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి ):**

రహదారి భద్రతపై అవగాహన కల్పించడం, వంద శాతం హెల్మెట్ ధారణను ప్రోత్సహించడమే లక్ష్యంగా కొత్తగూడ మండలంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ శ్రీ శబరిష్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, మంగళవారం కొత్తగూడ మండలంలోని పెగడపల్లి గ్రామంలో గూడూరు సీఐ వినయ్, కొత్తగూడ ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ అవగాహన సదస్సు నిర్వహించారు.50 మంది వాహనదారులను గుర్తించి, వారికి పోలీసు శాఖ తరపున 50 హెల్మెట్లను బహుకరించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇది కేవలం చట్టం కోసం కాదని, ప్రాణ రక్షణ కోసమని సూచించారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్పీ శ్రీ శబరిష్ ఐపిఎస్ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు సీఐ వినయ్ తెలిపారు.ఈ సందర్భంగా సీఐ వినయ్ మాట్లాడుతూ....

"ప్రమాదాలు జరిగినప్పుడు తలకు తగిలే గాయాల వల్లనే ఎక్కువ ప్రాణ నష్టం జరుగుతోంది. దీనిని అరికట్టాలంటే ప్రతి వాహనదారుడు బాధ్యతగా హెల్మెట్ ధరించాలి" అని అన్నారు. ఎస్సై రాజ్ కుమార్ మాట్లాడుతూ, పెగడపల్లి గ్రామంలో వంద శాతం హెల్మెట్ ధారణ లక్ష్యంగా తాము కృషి చేస్తున్నామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.మండల పోలీసులు చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమం పట్ల స్థానిక ప్రజలు మరియు వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. హెల్మెట్లు అందుకున్న వారు ఇకపై నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## తప్పుడు వార్త పై మండిపడ్డ పులిగిల్ల గ్రామ రైతులు



**మేం ఎక్కడ తుమ్మ చెట్లు నరక లేదు**
**గ్రామ పంచాయతీ పాలకవర్గానికి ఎలాంటి సంబంధం లేదు**
**పులిగిల్ల గ్రామ రైతులు**

**పరకాల, ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి) :**

హనుమకొండ జిల్లా నడికుడ మండలం పులిగిల్ల గ్రామంలో గ్రామ శివారులో ఉన్న నల్లచెరువు కట్టపై తుమ్మ చెట్లను అక్రమంగా నరికి వేస్తున్నారంటూ గ్రామస్తులు అడ్డుకున్నారు అనే కథనంపై ఓ పేపర్లో వచ్చిన కథనంపై పులిగిల్ల రైతులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టం చేసి వ్యవసాయ పంటలు పండిస్తే తుమ్మ చెట్ల నీడ వల్ల ఆ పంట ఏపుగా పెరగడం లేదని ఆ చెట్ల పైన ఉన్న ఆకులను తొలగించామే తప్ప ఎక్కడ కూడా నరికి వేయలేదు ఈ విషయంపై పులిగిల్ల గ్రామ పాలకవర్గానికి ఎలాంటి సంబంధం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి తప్పుడు కథనాలు ప్రచురించే వారిపైన ప్రచురించేందుకు అవకాశం ఇస్తున్న వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలనీ రైతులు అన్నారు.త్వరలోనే ఉన్నతాధికారాలు కలిసి అన్ని విషయాలు చేర్చిస్తమంటూ రైతులు చెప్పారు.. 17 ఎకరాల విస్తీర్ణంలో 50 ఏళ్ల నాటి సుమారు 100 తుమ్మ చెట్లు నరికారని వీటి బహిరంగ మార్కెట్లో 10 లక్షలు ఉంటుందని ఓ పేపరు వచ్చిన కథనంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి తప్పుడు వార్తలు తప్పుడు కథనాలు రాస్తే రాసిన వారు రాపిచ్చిన వారి పైన చర్యలు తీసుకుంటామని పులిగిల్ల రైతులు హెచ్చరించారు.

ఆరుగాలం కష్టం చేసి వ్యవసాయం చేస్తే మీకు తెలుస్తుంది. ఊరు మీద తిరిగి రాజకీయాలు చేస్తే మీకేం తెలుస్తుంది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వార్తలు రాసేవారు, రాపిచ్చే వారి పైన చర్యలు ఉంటాయి ఊళ్ళో తిరగకుండా చేస్తామంటూ కూడా పులిగిల్ల రైతులు హేచ్చరించారు.

## గ్రామ సమస్యలు తక్షణ పరిష్కారం కోసమే గ్రామ సభలు




**ఎంపీడీవో ఏ. రవీంద్రనాథ్**

**మహాదేవపూర్ ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి):**

గ్రామ సమస్యలు తక్షణ పరిష్కారం కోసమే గ్రామ సభ కార్యక్రమాలను మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహించడం జరుగుతుందని మహాదేవపూర్ ఎంపీడీవో ఏ. రవీంద్రనాథ్ అన్నారు మహాదేవపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం మండల ప్రత్యేక ఎంపీడీవో రవీంద్రనాథ్ అధ్యక్షతన మండలంలోని సర్పంచ్ లు పంచాయతీ కార్యదర్శులతోపాటు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారుల తో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ 99 రోజుల ప్రణాళిక లో భాగంగా ఏప్రిల్ 2 వ తేది న అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ సభ లు నిర్వహించాలని, గ్రామసభల ద్వారా ప్రజల అభిప్రాయాలను నేరుగా తెలుసుకునే అవకాశం ఉంటుందని పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం గ్రామ సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారాలు కనుగొనడం, ప్రభుత్వ పథకాల అమలును సమీక్షించడం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యొక్క లక్ష్యమని తెలిపారు. అంతేకాకుండా గ్రామ సభల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాలు, రైతులు, యువత స్వయం సహాయక సంఘాల సభ్యులు, లబ్ధిదారులు తప్పనిసరిగా పాల్గొనేలా ముందస్తుగా గ్రామంలో టాంటాం చేయించి గ్రామ సభ నిర్వహించాలని సూచించారు.గ్రామసభల్లో తాగునీరు, మహిళలు, వృద్ధులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని కూడా సూచించారు. గ్రామసభ యొక్క ఎజెండాను ప్రజలకు ముందస్తుగా సమాచారం అందించాలని, గ్రామసభలలో సమగ్ర చర్చ జరిగేలా చూడాలని తెలిపారు. గ్రామసభలలో రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు, మహాలక్ష్మి, గృహ జ్యోతి, పింఛన్లు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, మహిళా శక్తి వంటి పథకాలపై ప్రత్యేకంగా చర్చించాలని అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల అయినందున గ్రామసభల ద్వారా త్రాగునీరు, పారిశుద్ధము వంటి పనులకు చేపట్టుటకు గ్రామసభల ద్వారా చర్చించి పనులు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు సర్పంచులకు పలు సూచనలు ఇచ్చారు.

ఈసమావేశంలో మండల ప్రత్యేక అధికారి కిరణ్, గ్రామ పంచాయతీల సర్పంచులు, గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారుల తోపాటు పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వస్త్రాలు పెట్టి ఆశీర్వదించిన ఎమ్మెల్యే కెఆర్.నాగరాజు



**వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్**

**పర్వతగిరి, ఏప్రిల్ ఒకటి (వుదయం ప్రతినిధి ) :**

పర్వతగిరి మండల కేంద్రంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ బుధవారం వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు కుమార్తె పిన్నింటి అపూర్వ రావు వివాహ మహోత్సవంలో భాగంగా బుధవారం హల్దీ వేడుక నిర్వహించిన వేడుకలో నూతన వస్త్రాలు పెట్టి ఆశీర్వదించినారు.ఎమ్మెల్యే వెంట హన్మకొండ కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగళి వెంకట్రామ్ నరసింహ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జాటోతు శ్రీనివాస్ నాయక్, పిన్నింటి సునీల్ రావు, కర్ర హరీష్‌రెడ్డి, జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, పత్రి భాను ప్రసాద్, కత్తి సుధీర్ గౌడ్, నిఖిల్ రావు తో స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అంగన్వాడి పోషకాహారంపై అవగాహన



**వంటల పోటీలు**
**బహుమతుల ప్రధానోత్సవం.**
**తాహసిల్దార్ నంగునూరి రమేష్.**

**ఖానాపురం, ఏప్రిల్ 1 (వుదయం ప్రతినిధి):**

అంగన్వాడి కేంద్రాల నుండి అందజేసే పోషకాహారంపై అంగన్వాడి పిల్ల తలులకు గర్భిణీ స్త్రీలకు బాలింతలకు అవగాహన కల్పించినట్లు తాహసిల్దార్ నంగునూరి రమేష్ తెలిపారు. మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో ప్రజా పాలన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో పోషకాహారంపై అవగాహన కల్పించి వంటల పోటీలను ఏర్పాటు చేసి రుచికరమైన వంటలను తయారుచేసిన పిల్లల తల్లులకు బహుమతులు అందజేసినట్లు తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ రమ, గ్రామ సర్పంచ్ దాసరి రమేష్, ఉప సర్పంచ్ ఉప్పు రాజు, సిహెచ్ఓ లీల, ఏఎన్ఎం రాగం సునీత ఐకెపి సిసి కరుణ, వార్డు సభ్యులు వేములపల్లి వెంకటప్రసాదరావు, గుల్లపల్లి విజయ్, చలికంటి మల్లికార్జున్, కందుల రమసాంబయ్య, పాంశెట్టి లక్ష్మి, తోటకూరి సంధ్య, పల్నాటి నిర్మలశ్రీను, అంగన్వాడి టీచర్స్ మల్లి కాంబ, సుజాత, నాగమణి, ఇందిరా, హైమావతి పిల్లల తల్లులు గర్భిణీ స్త్రీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల్లో క్రమశిక్షణ నేర్పించే విషయంలో అంగన్వాడి టీచర్లు బాధ్యతగా వ్యవహరించాలి



**సర్పంచ్ హసీనా బానో**

**మహాదేవపూర్ ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి):**

పిల్లల్లో క్రమశిక్షణ, చక్కటి నడవడిక నేర్పించే విషయంలో అంగన్‌వాడీ టీచర్లు మరింత బాధ్యతగా వ్యవహరించాలని మహాదేవపూర్ సర్పంచ్ హసీనా బానో అన్నారు మహాదేవపూర్ మండల కేంద్రంలోని 1మరియు 8 అంగన్వాడి సెంటర్ లలో బుధవారం చిన్నారులకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం తోపాటు చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ హసీనా బానో పిల్లలకు దుస్తులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే తరం దృఢంగా ఉండాలని ఉద్దేశంతో ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు గర్భిణీలకు బాలింతలకు పౌష్టిక ఆహార పదార్థాలను అందించడం జరుగుతుందని తెలిపారు అదే కాకుండా అంగన్వాడీ కేంద్రాలలో 3 సంవత్సరాల నుండి 6 సంవత్సరాల చిన్నారులకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని అన్నారు.

చిన్న పిల్లలకు కన్నతల్లి తర్వాత అంగన్‌వాడీ టీచరే తల్లి వంటి వారన్నారు. వారిని ప్రేమగా చూసుకుంటూ ప్రాథమిక విద్యను అందించడంలో టీచర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. పిల్లలు ఆరోగ్యంగా ఎదగాలని, చిన్నతనం నుంచే బడికి వెళ్లడం అలవాటు చేసుకోవాలనే సదుద్దేశంతో అంగన్‌వాడీ కేంద్రాలు పని చేస్తున్నట్లు తెలిపారు. పిల్లల్లో క్రమశిక్షణ, చక్కటి నడవడిక నేర్పించే విషయంలో అంగన్‌వాడీ టీచర్లు మరింత బాధ్యతగా వ్యవహరించాలని సర్పంచ్ తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లు పిన్నింటి సుజాత, నాగలత,తోపాటు బాలింతలు గర్భిణీలు చిన్నారులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టిబి ముక్త్ భారత్ రెండో దశ



**ధర్మసాగర్ ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి ):**

ఈరోజు జిల్లా క్షయ నివారణ అధికారి డా. హిమబిందు మాట్లాడుతూ, టిబి ముక్త్ భారత్ రెండో దశ కార్యక్రమం లో భాగంగా ధర్మసాగర్ మండలం లో మూడు గ్రామాలు ధర్మసాగర్, ఎల్కుర్తి, మల్లక్కపల్లి గ్రామ పంచాయతీలలో వంద రోజుల పాటు ఆయుష్మాన్ ఆరోగ్య శిబిరాలు ద్వారా 14 సంవత్సరాలు పైబడిన అందరికీ సర్వే చేసి లక్షణాలు వున్న వారికీ క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు మరియు ఎక్స్ రే పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వాడుకొని రెండు వారాల మించి దగ్గు, బరువు తగ్గడం, సాయంత్రం జ్వరం, రెమెడీ లో రక్తం పడటం, ఆయాసం, ఆకలి తగ్గిపోవడం లాంటి లక్షణాలు వున్న మీ దగ్గర లో వున్న ఆరోగ్య ఉప కేంద్రం లేదా పల్లె దవాఖానలో సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలి అలాగే మీ చుట్టూ ప్రక్కల ఉన్న వారికి అవగాహన కల్పించి వారిని ఉచిత ఎక్రేలు ఉచిత పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. 112 కు పైగా ధర్మసాగర్ ప్రజలు దీన్ని ఉపయోగించుకున్నారు. టిబి ముక్త్ భారత్ మొదటి ఫేజ్ లో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రదర్శన కు గాను హన్మకొండ జిల్లా అవార్డు అందుకున్న సందర్భంగా ధర్మ సాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది జిల్లా క్షయ నివారణ అధికారి డా. హిమబిందు ని సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరుణ ,

పల్లె దవకాన డాక్టర్ మహేందర్ రావు, సూపర్వైజర్స్ రామ్మోహన్, సులోచన,ప్రసన్నకుమారి, సీనియర్ అసిస్టెంట్ రాధిక ఆయుష్ ఫార్మసిస్ట్ ల్యాబ్ టెక్నీషియన్స్ ఏఎన్ఎమ్స్ ఆశాలు మరియు జిల్లా స్థాయి నుండి టిబి సంబంధించిన టెక్నీషియన్స్ పాల్గొని విజయవంతం చేశారు.

## పొంగులేటిని విమర్శించే అర్హత లేదు



**గార్ల ఏప్రిల్ 01(వుదయం):-**

తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శించే అర్హత బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు లేదని పొంగులేటిపై చేస్తున్న వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని గార్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తాళ్లపల్లి కృష్ణ గౌడ్ డిమాండ్ చేశారు.

బుదవారం స్థానిక గార్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండా వెంకట్ రెడ్డి, జాతీయ శ్రీ శక్తి అవార్డు గ్రహీత శంషాద్ బేగం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక సామాన్య కార్యకర్త నుంచి అసమాన్య నాయకుడిగా ఎదిగిన పొంగులేటిపై అర్థం లేని విమర్శలు చేయడం అవివేకమని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 2012 నుంచి ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ రాష్ట్ర ప్రజల ప్రేమాభిమానాలు పొందుతున్న జననాయకుడు పొంగులేటి అని ఆయన మీద అర్థికపరమైన విమర్శలు చేస్తున్నవారు ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు.పొంగులేటి ఎదుగుదలను చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్న వారి వ్యాఖ్యాలని వెనిక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ బాపనపల్లి సుందర్,యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు షైక్ యాకూబ్ పాషా, కోలా కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు సాయన్న, పిల్లలమర్రి వీరస్వామి, కోలా రుత్విక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం పై అవగాహన సదస్సు



**సర్పంచ్ గారే సంహేద్ర బిక్షపతి**

**రాయపర్తి ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి):**

పిల్లలకు పౌష్టికాహారం అందించాలనీ గ్రామ ప్రథమ పౌరాలు గారే సంహేద్ర బిక్షపతి అన్నారు. మండల కేంద్రంలోని కొత్త రాయప

అంగన్వాడి సెంటర్ లలో బుధవారం చిన్నారులకు పౌష్టికాహారం కార్యక్రమంతోపాటు గర్భిణీలకు బాలింతలకు కిషోర్ బాలికలకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ గారే సంహేద్ర బిక్షపతి హాజరై అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ పిల్లలు రాబోయే తరం దృఢంగా ఉండాలని

ఉద్దేశంతో ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు గర్భిణీలకు బాలింతలకు పౌష్టిక ఆహార పదార్థాలను అందించడం జరుగుతుందని తెలిపారు. అదే కాకుండా అంగన్వాడీ కేంద్రాలలో 3 సంవత్సరాల నుండి 6 సంవత్సరాల చిన్నారులకు కార్యక్రమం చేపట్టిందని అన్నారు.చిన్న పిల్లలకు కన్నతల్లి తర్వాత అంగన్‌వాడీ టీచరే తల్లి వంటి వారన్నారు. వారిని ప్రేమగా చూసుకుంటూ ప్రాథమిక విద్యను అందించడంలో టీచర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. పిల్లలు ఆరోగ్యంగా ఎదగాలని, చిన్నతనం నుంచే బడికి వెళ్లడం అలవాటు చేసుకోవాలనే సదుద్దేశంతో అంగన్‌వాడీ కేంద్రాలు పని చేస్తున్నట్లు తెలిపారు.

పిల్లల్లో క్రమశిక్షణ, చక్కటి నడవడిక నేర్పించే విషయంలో అంగన్‌వాడీ టీచర్లు మరింత బాధ్యతగా వ్యవహరించాలని సర్పంచ్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారి డెబోర, అంగన్వాడీ టీచర్ లు ఐత కృష్ణవేణి, ఐత విజయరాణి, చంద్రకళ గారే కవిత తోపాటు బాలింతలు గర్భిణీలు చిన్నారులు పాల్గొన్నారు.

## మూడు నెలల ఉచిత సన్నబియ్యాన్ని పంపిణీ




**గ్రామ సర్పంచ్ గారే సంహేద్ర బిక్షపతి**

**రాయపర్తి ఏప్రిల్ 1 (వుదయం ప్రతినిధి):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూడు నెలలకు సరిపడ సన్న బియ్యాన్ని రాయపర్తి మండల కేంద్రం లోని రేషన్ చౌక్ దుకాణం లో గ్రామ సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకంలో ఇది ఒకటి నిరుపేదలకు సన్న బియ్యం ఇవ్వాలి అనే ఉద్దేశంతో సమాజంలో అందరూ సమానులే దృఢ సంకల్పంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మచ్చ రమేష్, మైనార్టీ మండల నాయకులు ఎండి గౌసు ఖాన్, డీలర్ పరకాల నాగరాజు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

